మహాన్ న్యూస్

# రంజాన్ పర్వదినం సందర్భంగా

బివైసిపి పట్టణ అధ్యక్షులు వేమ సురేష్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామనియోజకవర్గం పరిధిలోని స్థానిక మండల కేంద్రమైన కంచికచర్ల లో రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా కంచికచర్ల పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబుకి వారి ఇంటి వద్ద వెళ్లి ఐదవ వార్డ్ లోని ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమ సురేష్ బాబు మాట్లాడుతూ..ఈ పవిత్రమైన రంజాన్ పండుగ మనందరిలో ఐక్యత, సహనాన్ని పెంపొందించే పండుగ అని అన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును పవిత్రం చేసుకుని, సమాజంలో



సౌహార్దాన్ని పెంపొందించడం రంజాన్ పండుగ ప్రత్యేకత అని తెలియజేశారు. ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ రంజాన్ పండుగ అందరికీ



ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం తీసుకురావాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణుల అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల మద్దతు ధరకు కాంగ్రెస్ భరోసా

### మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డిరి

**మహాన్ న్యూస్,దుబ్బాక, మర్చి 21:** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ మక్కలను తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మొక్కజొన్నలను శుభ్రపరచి, నిర్ణీత తేమ శాతం వచ్చే వరకు బాగా ఆరబెట్టి విక్రయించాలన్నారు. నాణ్యమైన దిగుబడిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటా ప్రక్రియను



వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఇవీజ) చైర్మన్ కొంగరి రవి, వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి, కడుదురి నరేందర్ రెడ్డి, మెట్ల సంజీవులు, చర్లపల్లి బాల్ రెడ్డి, నర్సింలు, కౌన్సిలర్ తునికి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లు గారి రామచంద్ర రెడ్డి, ఐరేని సాయి తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 1994 లో. ఆనాటి ముఖ్యమంత్రివర్యులు అన్న నందమూరి తారక రామారావు గారితో శాసనసభ్యులు నర్రా రాఘువరెడ్డి గారు

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్**
**మహేశ్వరం మార్చ్ 21** 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రివర్యులుగా ఎనలేని సేవలు చేసిన అన్న నందమూరి తారక రామారావు గారితో నాటి శాసనసభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే గారు ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నర్రా రాఘవరెడ్డి గారితో కలిసి కృష్ణా జలాలు నల్గొండ జిల్లాకు తీసుకురావడంలో ఆనాడు ఆనాటి ముఖ్యమంత్రివర్యులు అన్న తారకరామారావు గారు మరియు నకిరేకల్ శాసనసభ్యులు గారు శ్రీ నర్ర రాఘవరెడ్డి గారు ఎంతగానో కృషి చేసినారు అని చెప్పడానికి ఈ యొక్క అరుదైన ఫోటో ఈరోజు నాకు లభ్యమైనది మరియు 1994లో పూర్తిగా కరువు తాండవించిన సమయంలో అన్నగారి యొక్క కృషి అన్నగారు భగీరథునిగా మారి అప్పుడు అన్నగారు విజయవాడ నుండి హైదరాబాద్ నగరానికి త్రాగునీరు అప్పుడు కొన్ని రైళ్లల్లో కొన్ని ట్రైన్లలో తీసుకువచ్చి హైదరాబాదులో ఉన్న జనానికి తాగునీరు అందించిన ఘనత స్వర్గీయ ఎన్ టి రామారావు గారికి దక్కుతుంది అలాగే అప్పుడు అన్నగారు కృత్రిమ వర్షాలు కూడా కురిపించింది నాకు ఇప్పటికీ జ్ఞాపకం ఉన్నది అన్నగారు గండిపేట చెరువులో అడుగడుగునా పెద్ద బోర్లు వేయించి ఆ యొక్క నీటిని జంట నగరాలకు సప్లై చేసిన మహానుభావుడు భగీరథుడు అన్న ఎన్టీ రామారావు గారు అన్నగారిని ఎంత పొగిడినా తక్కువనే ఎందుకనగా 1982లో అన్నగారు పార్టీ స్థాపించిన సమయంలో స్థాపించిన కొద్ది రోజులలో నేను పార్టీ సభ్యత్వం అనగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్నాను అప్పుడు రంగారెడ్డి జిల్లా కన్వీనర్ స్వర్గీయ నామని మురళి గారి నుండి సభ్యత్వం తీసుకుని మహేశ్వరం మండలానికి తెలుగు యువత అధ్యక్షునిగా సేవలందించినాను అన్నగారు 1983లో అన్నగారి యొక్క మొట్టమొదటి ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి సంతకం రెండు రూపాయల కిలో బియ్యం పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ఈ రెండింటిపై సంతకం చేసిన మొట్టమొదటి మొగోడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు అని నేను సగర్వంగా చెప్పదలచుకున్నాను ఎందుకనగా 1982 వరకు కూడా పటేల్ పట్వారి వ్యవస్థ నడిచింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆదివాసీలు అట్టడుగు వర్గాలు ఎవరు కూడా మైకు పట్టుకొని మాట్లాడిన పాపాన పోలేదు అన్నగారు ఎప్పుడైతే టిడిపి పార్టీని స్థాపించినారు ఆ రోజు నుంచి బీసీలకు పూర్తి స్వేచ్ఛ లభించింది అని చెప్పడానికి నేనే నిదర్శనం అన్నగారు ప్రతిదినము ప్రతిరోజు అనుదినము అనుక్షణం ప్రతి దినము ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ ఆ వయసులో కూడా అన్నగారు జనతా వస్త్రాలు ప్రవేశపెట్టి మా పద్మశాలి సమాజానికి మా నేత సమాజానికి మా చేనేత సమాజానికి చేయూతనిచ్చి మరి వారి యొక్క జనతా వస్త్రాలు మీ ప్రభుత్వం కొనుగోలు చేసి మాకు రోజులో మూడు పూటలా



మూడు ముద్దలు తిన్న రోజులవి ఆ రోజులు ఇప్పటికీ కూడా నా జాతి గాని నా నేత గాని నా చేనేత గానీ మర్చిపోలేని జ్ఞాపకాలు మరి ఇప్పుడు మా యొక్క బతుకులు చాలా దీనస్థితిలో ఉన్నాయి ఎందుకు అనగా నూలు ధరలు పెరిగినవి జీఎస్టీ పెరిగింది నేసిన నేతకు గిట్టుబాటు ధర రాక నా నేత కార్మికులు చేనేత కార్మికులు అప్పుల పాలై బిడ్డల పెండ్లిలు కూడా చేయలేని స్థితిలో ఉండి రోజుకు ఒక ఊరిలో ఉరి తాళ్ళకు వేలాడుతున్న నా జాతి బిడ్డలు నా నేత బిడ్డలు నా చేనేత బిడ్డలను రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పట్టించుకోని మేము నేసిన నేతకు మేము నేసిన బట్టకు గిట్టుబాటు ధర లభించేటట్టు మీరు కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించి నా జాతిని బతికించాలని బట్ట ఉండడానికి ఇల్లు తినడానికి తిండి అనే నినాదంతో కూడు గూడు గుడ్డ ఈ మూడు నినాదాలతో అన్న గారు ముందుకు నడిపించినారని చెప్పడానికి నేనే నిదర్శనం నేను ప్రతి రోజు మహేశ్వరం నుండి నేను నాతో పాటు భీమనపల్లి శంకర్ వారితో పాటు జిల్లా మల్లేశా మేము ముగ్గురం కలిసి సైకిల్ పై మహేశ్వరం నుండి రామకృష్ణ సినీ స్టూడియో గోల్కొండ చౌరస్తాలో ఉండినది అక్కడికి వెళ్లి అన్నగారి యొక్క ఉపన్యాసాన్ని వినే వాళ్ళం అప్పుడు అన్నగారు నాకు వారి యొక్క మైకునిచ్చి మాట్లాడించిన మొగోడు మాకు ధైర్యాన్ని ఇచ్చిన మొగోడు కనిపించే దేవుడు ఎవరు అంటే స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు కృష్ణుడు నీవే అర్జునుడు నీవే భీముడు నీవే రాముడు నీవే లక్ష్మణుడు నీవే నకులుడు నీవే సహదేవుడు నీవే కంసుడు నీవే యమధర్మరాజు నీవే నరికించేవాడు నీవే ఉరికించేవాడు నీవే సహదేవుడు నువ్వే ప్రతి ఒక్క భగవంతుని రూపము నీదే అన్న నిన్ను ఈ ప్రపంచ సూర్యచంద్రులు ఉన్నంతవరకు అన్నగారిని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అట్టడుగు వర్గాలు ఆదివాసీలు గో గుండ్రులు చెంచులు మిమ్మల్ని మరవరు ఎందుకనగా మీ యొక్క సేవలు ప్రతి ఒక్కరికి అందినవి ప్రతి ఒక్కరూ పొందినారు ప్రతి ఒక్కరూ ఆనందంతో చిరునవ్వులతో జీవితాన్ని కొనసాగించినారు మరి మీలాంటి మహానుభావుడు మీలాంటి యుగ పురుషుడు మళ్లీ పుట్టాలి మాకు మీరు మీరు ఇద్దరు కూడా స్వర్గస్తులైనారు మీరు ఏ లోకంలో ఉన్న మా తెలుగు రాష్ట్రాల గురించి ఆలోచిస్తారు మా యొక్క బ్రతుకుల గురించే ఆలోచిస్తారని కోరుకుంటూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు, కష్టాలు ఎక్కడో కన్నీళ్లు ఎక్కడో కర్నాటి అక్కడ, కే యం ,ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ నా

## మెదక్ జిల్లా డిసిసి కార్యదర్శిగా బుడ్డ భాగ్యరాజ్ నియామకం-

### చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుడ్డ భాగ్యరాజ్ కు శాలువాతో ఘనంగా సత్కరం



**మహాన్ న్యూస్,దుబ్బాక మర్చి 21:** మెదక్ జిల్లా డిసిసి కార్యదర్శిగా బుడ్డ భాగ్యరాజ్ నియామకంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని కొంపల్లిలో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని మెదక్ డిసిసి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి బుడ్డ భాగ్యరాజ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిసి ఉపాధ్యక్షులు రజనక ప్రవీణ్ కుమార్, కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందించారు.

## .ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

### - ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు



**మహాన్ న్యూస్,దుబ్బాక, మర్చి 21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులోని ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక మున్సిపల్ బిఆర్ఎస్ మైనారిటీ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ షాదుల్,పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి,పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

## డంప్ యార్డ్ ను తరలించాలి

**మహాన్ న్యూస్,దుబ్బాక ,మార్చ్ 21:**
దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట పదో వార్డ్ లో గల డంప్ యార్డ్ ను వెంటనే అక్కడనుండి వేరే స్థలానికి మార్చాలని దుబ్బాక బి జే పి మున్సిపాలిటీ పదవ వార్డు ఇన్చార్జి కాపర బోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన డంప్ యార్డ్ ను పరిశీలించి మాట్లాడారు. డంప్ యార్డ్ ప్రజల ఆవాసాల సమీపం లో ఉండటం వలన ప్రజలు అనేక రకాల రోగాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. డంప్ యార్డ్ నుండి వచ్చే దుర్గంధం వలన గాలి కాలుష్యం తో పాటు నీటి కాలుష్యం ఏర్పడి చాలామందికి చర్మ వ్యాధులు కలిగి



ఆసుపత్రుల పాలవుతున్నాట్టు ఆయన తెలిపారు. సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల మోడల్ పాఠశాల ఉన్నందున అక్కడ చదువుకునే విద్యార్థులు అనారోగ్యాల పాలయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డంప్ యార్డ్ ను అక్కడి నుండి తీసి వేసి వేరే స్థలానికి మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి డంప్ యార్డ్ అక్కడినుండి వేరే స్థలానికి మార్చే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గా మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి.

**మ హన్ న్యూస్ మార్చ్ 21**
**ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర**
**మేడ్చల్ జిల్లా.**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి, ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదర భావం మరింత బలపడాలని కోరుకున్నారు, వారితో ఆనందాన్ని పంచుకున్నారు.

